క్రీ.శ. 1919 అంతమున అమృతసర్‌లో జరిగిన కాంగ్రెసు అధివేశనమునకు సంబంధించిన స్వాగతసమితి కార్యకలాపములను నిర్వర్తించిన వారిలో నూటికి 75 మంది ఆర్య సామాజికులే. స్వాగత సమితి అధ్యక్షపదవిని స్వీకరించిన శ్రద్ధానంద స్వామి ప్రభావ, పరిశ్రమల వలననే అమృతసర కాంగ్రెస్ మహాసభ అధివేశనములు సఫలమైనవని చెప్పక తప్పుగు. స్వాగతాధ్యక్షుడు తన భాషణమును రాష్ట్రభాషయైన హిందీభాషలో చదువుట కాంగ్రెస్ చరిత్రలో మొదటిసారి యని చెప్పవలయును. అదియును కాంగ్రెసుకు ఆర్య సమాజ మిచ్చిన మొదటి వర మనవచ్చును.

## ఆర్య సామాజిక విప్లవకారులు

యూరపునందు విప్లవకారులను సమకూర్చుటలో శ్యామజీ కృష్ణవర్మ వహించిన ప్రముఖ భాగమును పూర్వమే వర్ణించి యున్నాము. భారతదేశమున నంతకు పూర్వమే విప్లవకారుల దళము జన్మించియుండెను. కొందరు విప్లవకారుల కార్యప్రణాళిక నంగీకరింపక పోవచ్చును. కాని ఆ విప్లవకారుల ఓజస్వంతమగు దేశభక్తిని, వారి అద్భుత సాహసమును భారతవాసులలో నెవ్వరును తిరస్కరింప జాలరు. స్వరాజ్య ప్రాప్తియందు వారొనర్చిన బలిదానము వలన నెంతయో సహాయము లభించిన దనుటలోను అవంతయు సందేహము లేదు.

ఆర్య సమాజ సిద్ధాంతముల ననుసరించి విప్లవాదులలో మొదటివాడు మదనలాల్ ధీంగడా. అతడు లండన్‌లో కర్నల్ వాయలీని హత్య చేసినవాడు. కోర్టులో యువకుడైన మదనలాల్ తన సమాధానము నిట్లు చెప్పి యున్నాడు. "నా వంటి నిర్ధనుడు, మూర్ఖయువభక్తుడునునైన పుత్రుని దగ్గర దేశమాత కర్పించుటకు నా దేహము నందలి రక్తమునకు మించి మరి యేమి యున్నది ? నాయీ రక్తముతోనే దేశమాత చరణము లందు శ్రద్ధాంజలి నర్పించుచున్నాను. భారతదేశమున నిప్పుడు నేర్పవలసిన శిక్షణ ఎట్లు మరణించవలయు ననునదితప్ప మరియొకటి లేదు. నేర్పవలసిన పద్ధతియు స్వయం మరణించుటయే. నేను మాటి మాటికి భారత దేశమున జన్మించి మాతృసేవలో ప్రాణముల నర్పించవలయుననియే నేను భగవంతుని ప్రార్థించుచున్నాడ; వందేమాతరమ్."

యువావస్థలో విదేశీయులలో ఆర్య సమాజ సిద్ధాంతములను ప్రచారము చేయనేగిన వారిలో భాయీ పరమానంద గారు కూడ ఒకరు. ఆయన పంజాబులో విప్లవవాదులలో ముఖ్యుడై ప్రభుత్వ క్రోధమునకు గురియై జన్మఖైదు ననుభవించుటకు అండమాన్ దీవులకు పంపబడెను. భాయీ బాలముకుంద్, భాయీ పరమానంద్ ఇద్దరు.... సోదరుల డి.ఎ.వి. కాలేజిలో బి.ఎ. పరీక్షలో ఉత్తీర్ణులైరి. 1910–11 సంవత్సరములలో పంజాబునందు ఏర్పడిన రాజనైతిక అశాంతిదువరము పలువురు నవయువకులను విప్లవవాదులుగా మార్చివైచెను. వారిలో భాయి బాలముకుంద్ కూడ నొక్కడు. లాహోర్ షడ్ యంత్ర కుట్ర–కేసులో నతడును పట్టుబడెను. దీనానాథుడను వ్యక్తి ప్రభుత్వము పక్షము వహించి సాక్ష్యము చెప్పినందున ఉరిశిక్షకు గురియైనవారిలో బాలముకుంద్ కూడ ఒకడైయుండెను. అతని బలిదానముతో సంబంధముగల మరియు సత్యసుందర బలిదానమునకు సంబంధించిన గాథ యొకటి యిట్లున్నది.

"భాయీ బాలముకుందుని నవ వివాహిత పత్ని తన భర్తను ఉరికంబము నెక్కించిన వార్తవినుటయే తడవుగాలేచి స్నానమొనర్చి క్రొత్త వస్త్రములను అభరణములను ధరించి వెళ్ళి యొక అరుగు మీద కూర్చుండెను. అట్లు కూర్చుండి వెంటనేతన ప్రాణములను త్యజించి తానుకూడ మాతృభూమి వేదిక మీద బలిదాన మొనర్చియుండెను.

ఈ దంగాలోనే మహాత్మా హంసరాజు యొక్క సుపుత్రుడు బలరాజు కూడ పట్టుకొనబడెను. ఇట్లే పలువురు ఆర్య సామాజికులు విప్లవవాదులను నెపమున పట్టుబడి దుర్భరజైలుశిక్షల ననుభవించిరి. ఎందరో ఉరిశిక్షలపాలయిరి.

క్రీ.శ. 1924–25లో ఉత్తరప్రదేశమున విప్లవవాదులకు సంబంధించిన సంఘ మొకటి బలమైనది యేర్పడెను. ఆ సంఘ మొనర్చిన అనేక ఘనకార్యములలో కాకోరి బందిపోటు కేసు ఒకటి మిక్కిలి ప్రసిద్ధ మైనది. ఆ దళమునకు ముఖ్యనాయకుడైన శ్రీ రామప్రసాద్ "బిస్మిల్" ప్రసిద్ధ ఆర్య సామాజికుడే. అతని సహచరుడైన గేందాలాల్ కూడ ఆర్య సమాజ సిద్ధాంతముల నంగీకరించువాడే. రామప్రసాద్ "బిస్మిల్" మాత్రము మిక్కిలి చిన్నవయస్సు నుండియే విప్లవవాదుల ఆలోచనలచే

ప్రభావితుడైయుండెను. అతడు ప్రభుత్వపు కార్యాలయముల మీదను, ట్రెజరీల మీదను జరిగిన అక్రమణలలో పాల్గొని యుండెను. చివరకు లక్నో సమీపమున కాకోరి స్థానమున జరిగిన భయంకరమైన బందిపోటు దొంగతనములో రామప్రసాద్ "బిస్మిల్" ఆ దళానికి ముఖ్యుడుగా పట్టుకొనబడెను. "బిస్మిల్ కవి కూడ. ఇది యతని కవితకు సంబంధించిన ఉపనామమే. అతడు జైలులో తరుచుగా పాడుకొను గీతములలో గల అంతిమ చరణములలో నొకదేశభక్తుని నిజమైన హృదయవేదన ప్రకటమగు చుండెడిది.

"అబ్ న పిఛలే వల్ వలే హైం, ఔర్ న
అరమానోంకీ భీడ్
ఏక్ మిటజానేకీ హసరత్ బస్ దిలే
బిస్మిల్ మే హై"

ఇప్పుడు బిస్మిల్ హృదయమున ఆ కోరికలు గానీ, భావములు కాని లేవు. చావవలెనను కోరిక మాత్రము మిగిలి యున్నదని భావము.

ఉరికంబము నెక్కుచు "బిస్మిల్" ఈ క్రింది గీతము పాడియుండెను.

"మాలిక్ తేరీ రజా రహే, ఔర్ తూ
హీ తూ రహే
బాకీ మైన రహూం, న మేరీ
అరజూరహే"

ఓ భగవన్! స్వామీ! నీ కోరిక మాత్రమే మిగులుగాక! నీవు మాత్రమే ఉందువు గాక! నేను కాని నా కోరిక గానీ ఉండ కుండు గాక!

## గురుకుల శిక్షా ప్రణాళిక

రాష్ట్రీయ జాగృతి మూలమున లభించిన స్వరాజ్య ప్రాప్తిలో ఆర్య సమాజము ప్రారంభించిన గురుకుల ప్రణాళిక కూడ నొక గొప్ప సహకారమన వలయును. క్రీ.శ. 1900 సంవత్సరమున గుజరావా లాలో గురుకులము స్థాపింపబడెను. క్రీ.శ. 1902లో కాంగడీ గ్రామ సమీపమున గంగాతటమున ఆ గురుకులము శిక్షణాలయ రూపమున ప్రతిష్ఠితమయ్యెను. ప్రారంభముననే గురుకుల మూల సిద్ధాంతములు రాష్ట్రీయ భావనాత్మకము లైనవిగానే స్వీకరింపబడెను. ఆశ్రమమున విద్యార్థులు గురువుల సంరక్షణలో నుండుట గురుకుల శిక్షా ప్రణాళికకు ప్రథమము అవశ్యకమునైన అంగముగా నుండెను. వారి వేషభూషలు భారతదేశానికి సంబంధించినవై సాదాగా నుండవల యును. విద్యార్థుల కొనంగబడు ఆధునిక విషయములకు సంబంధించిన శిక్షణ అంతయు రాష్ట్రభాషయైన హిందీలో ఇయ్యబడెడిది. సంస్కృత వాఙ్మయము, ఆర్య ధర్మము ప్రతి విద్యార్థి యొక్క శిక్షణకు ముఖ్యాంగములై యుండెను. ఈ విశేషతయే యే జాతికైనను రాష్ట్ర నిర్మాణ శిక్షలో ముఖ్యముగా నుండదగినది. గురుకుల ములో నిది మొదటినుండియు నుండెడిది. కాంగడీ గురుకుల స్థాపన తరువాత దేశమున ననేకస్థలములందు గురుకుల ములు వెలసినవి. దయానంద మహర్షి తనచే రచింపబడిన గ్రంథములలో నిర్దేశించిన సిద్ధాంతములేగురుకులములలో నన్నింటియందును స్వీకరింపబడెను. క్రీ.శ. 1906 నుండి 1919 వరకు జరిగిన రాజనైతిక ఉత్థాన సమయము నందు రాష్ట్రీయ శిక్షామహత్త్వమును గుర్తించి భారతి ఆంగ్లేయ శిక్షణాలయములను బహిష్కరించి రాష్ట్రీయ శిక్షణాలయముల నారంభింప మొదలిడెను కాని అవి రాజనైతిక ఆందోళన ప్రబలినపుడవి శిక్షణాలయములుగ బాగుగ ప్రకాశించెడివి. పతన సమయమున నవియు శిథిలము లగుచుండెడివి. రాష్ట్రీయ శిణాలయములలో నూటికి తొంబది తొమ్మిది రాజనైతిక ఆందోళనకు సంబంధించిన ఉత్థాన పతనముల ననుస రించుచు లుప్తప్రాయము లయ్యెను. కాని గురకుల శిక్షణాలయములు మాత్రము రాజనైతిక ఆందోళన వలన నేర్పడు ఆఘాతపరంపరను నిరంతరము సహిం చుచు జీవించుటయేకాక క్రమవికాసమును సంపాదించుకొన గలిగినవి. అవి ప్రభుత్వముతో నెట్టి సంబంధము పెట్టుకొనక స్వతంత్రములై రాష్ట్రీయ శిక్షాదీపమును నిరంతరము ప్రజ్వలింపజేయుచుండెను. నేటి స్వాధీన భారత ప్రభుత్వ మీ సత్యము నంగీకరించినను అంగీకరింపకున్నను స్వరాజ్యము లభింపక మానదు. ప్రభుత్వ నాయకు లెల్లరు "గురుకులములకు సంబంధించిన నిజమైన రాష్ట్రీయ శిక్షణాలయము వాని యాధారభూత పద్ధతి మాత్రమే రాష్ట్రము యొక్క మానసిక దాస్యమునకు మందు" అని ముక్తకంఠ ముతో ఘోషించుచుండెడివారు.

## సంఘసంస్కరణము

మనదేశపు నైతిక పతనమునకు ముఖ్యకారణము సాంఘిక దురాచారములే యనుట సర్వసంమత విషయము. పుట్టుకతో వచ్చు కులభేదములు, అస్పృశ్యతయనెడి భయంకర వ్యాధి, స్త్రీలు చదువరాదనుట వారియెడ సంఘము నందుగల నైచ్యభావము మున్నగు రోగ కీటాణువులు జాతిని ఎంతగా నిర్బలము చేసినవో చెప్పజాలము. జాతికి సంభవిం చిన ఈ రోగముల నివారణతో బాటు భారతజాతి స్వాధీనతను సమీపింప ప్రారంభించిన దనుటయునెల్లరికి తెలిసిన విషయమే. రాజ్యక్రాంతి అంతిమ స్థితికి చేరువయైనపుడు ఈ సాంఘిక రోగములు బొత్తిగా నశింపకపోయినను వాని మూల ములు మాత్రము తప్పక శిథిలములయి నవని స్పష్టము కాదొడగెను. జాతిపంక్తిభేద బంధనములను తొలగించుటయందును, అస్పృశ్యతాభూతమును పారదోలుట యందును, స్త్రీలను శిక్షితలనుజేసి వారికి సంఘమున సున్నత స్థానము నొసంగుట లోను ఆర్య సమాజమన్ని సంఘములకంటె ముందంజవేసిన తదనుటను ఆర్య సమాజ ఘోరవిరోధియు నంగీకరింపకపోడు. అర్వాచీన భారతమున మహర్షి దయానంద స్వామి ప్రథమ సంస్కర్తయై సాధారణ జనులలో కూడ సామాజిక జాగృతిని కలిగించెను. దయానంద స్వామి గాంధి మహాత్ముని కంటె ఆరువిదయేండ్లు ముందు సమాజ సంస్కరణ రూప మంగళాచరణము చేయని పక్షమున సత్యాగ్రహము సఫలమై ఉండెడిది కాదు. భారతదేశమున అధిక భాగములో సంఘ సంస్కరణ యోజనలను కార్యాన్వితము చేయు శ్రేయస్సు ఆర్య సమాజమున కియ్యక తప్పదు.

ఇరువదియవ శతాబ్దపు మొదటి నలువది సంవత్సరముల చరిత్రపై దృష్టి

సారించినచో ఉత్తర భారతమున నెల్ల ప్రాంతములందును ఆర్య సమాజ కార్యకర్తలు సంఘ సంస్కరణాగ్ర దూతలుగా మనకు కనిపింతురు. ఒకప్పుడు బడోదారాజ్యము శిక్షాప్రచారమునందును, సంఘసంస్కరణము నందును ముందంజవేసినట్లు అంగీకరింపబడుచుండెడిది. గాయక్వాడ సయాజీరావు మహారాజును సంస్కరణ వైపునకు ప్రేరణచేసిన శ్రేయస్సు వారి మానసిక గురువు నిత్యానంద స్వామి మహారాజునకు లభించెనని తజ్ఞులు చెప్పుదురు. ఆ నిత్యానంద స్వామికి సంబంధించిన సంస్కరణల, కేంద్రితము చేసిన మహానుభావుడు అమృతసర్‌కు చెందిన ఆర్య సమాజికుడైన రాజ్యరత్న పండిత ఆత్మారామ్ గారై యుండిరి. నిత్యానంద స్వామి, పండిత ఆత్మారామ్ ఇరువురును ఆర్య సమాజికులే. ఇట్లే ఎక్కడెక్కడ సంఘ సంస్కరణ దుర్ఘటమగుచుండెనో యటనట ఆర్య సమాజ కార్యకర్తలు మైదానమున దూకుచుండెడివారు.

## స్వామి హత్యకు కారణము

సత్యాగ్రహ ప్రారంభ కాలములో అందు ఆర్య సామాజకులు అసాధారణ ఉత్సాహముతో పాల్గొనినట్లు ఈ వ్యాసము మొదట వ్రాసియుంటిని. ఆయాందోళనము వారికి ధార్మిక భావనతో ఓతప్రోతమై యున్నట్లు తోచి యట్లు చేసిరి. క్రీ.శ. 1922-23 సంవత్సరములో ఆయాందోళన శిథిలమైనందున నొక క్రొత్త పరిస్థితి యేర్పడినది. యూరపు మహా యుద్ధమున విజయము సాధించిన మిత్ర రాజ్యములు ఖిలాఫత్‌ను నాశనము చేసి భారతదేశపు ఖిలాఫత్ ఆందోళమునంతయు చేసరి. సాధారణ మహమ్మదీయులును ఖిలాఫత్‌పేరుతోనే కలిసి గాంధీ మహాత్ముని సత్యాగ్రహాందోళనము నందును పాల్గొనిరి. కాని ఖిలాఫత్ అంతము కాగానే మహిమ్మదీయులు కాంగ్రెసు నుంజి వైదొలలగిరి. కాని వారిలో సంఘీభావము దృఢపడెను. వారిపైమౌల్వీల ప్రధానత చరమ సీమ నందుకొనినది. ఈ పరిస్థితిలో భారత దేశమున సాంప్రదాయక సంఘర్షణ ప్రారంభమయ్యెను. మలబార్, ముల్తాన్ మున్నగు ప్రాంతములలో హిందువులపై భయంకరమైన ఆక్రమణులు జరిగెను. అప్పుడు జీవిత సంస్థయైన ఆర్య సమాజము శాంతిపూర్ణములైన ఉపాయములతో ఆ యాక్రమణలకు ప్రతిరోధమేర్పరుప లిగెను. దీనిని మొదట మహమ్మదీయ నాయకులు, వారి దృష్టితోనే జూచు రాజకీయ నాయకులు కొందరు ఆర్య సమాజము మీద దోషారోపణ జేయదొడగిరి. జైలు నుండి బయటపడిన మౌలానా మహమ్మద్ అలీ, మౌలానా షౌకత్ అలీ సోదరులు పైకి రాష్ట్రవాదులుగా కనబడుచు, హృదయములందు సంప్రదాయ వాదులైన మహమ్మదీయులకు నాయకులైరి వారుచెప్పిన మాటలను నమ్మి గాంధీ మహాత్ముడు కూడ ఆర్యసమాజమును దోషిగా నిశ్చయించెను. తన ఈ నిశ్చయమును మిక్కిలిగా త్వరపడి "యంగ్ ఇండియా"లో ప్రచురించెను. మహాత్ముని యా ఏక పక్షీయలేఖ ఆర్య సామాజికుల హృదయములకు మిక్కలి బాధకలిగించెను. ఆ లేఖ ద్వారాగాంధీ మహాత్ముడు వాస్తవముగ ఆర్య సమాజమునకు మిక్కిలి యన్యాయ మొనరించిన వాడయ్యెను. అందువలన నాయన తరువాత తన లేఖల మూలమున ఆదోషమును పరిమార్జనమును చేయుటకు యత్నించెను. కాని తన మొదటి లేఖవలన నాటిన కంటకములను దూరము చేయజాలక పోయెను. ఆ లేఖవలన ఏర్పడిన సుదూర పరిణామములలో మనము శ్రీ శ్రద్ధానంద స్వామి, రాజపాల్ మహాశయుల హత్యలు పరిగణింపవచ్చును.

ఆర్య సామాజికుల రాష్ట్రియ భావన మిక్కిలి గంభీరమైనది. కాని పక్షమున పైన వర్ణించిన ఘటనల పరిణామరూపమున ఆర్య సమాజ సదస్యులు రాష్ట్రియ ఆందోళనము నుండి విముఖులై యుండెడివారు. వారి రాష్ట్రీయత రాజకీయ నాయకుల సామయిక లేఖల మీద ఆధారపడినది కాదు. అది దయానంద మహర్షి ద్వారమున నేర్పడిన నిష్కలంక దేశభక్తిపై ఆధారపడినది. అందువలననే రాజనైతిక నాయకులలో కొందరి వ్యవహారముతో నసంతుష్టలయినను ఆర్య సామాజికులు స్వాధీనతా సంగ్రామము నుండి వేరుకాజాలక పోయిరి. వారు నిరంతరము పాతిక సంవత్సరముల వరకు జరిగిన యెల్లపోరాటము లందును గాంధీ మహాత్ముని నాయకత్వము నంగీకరించి సహకరించుచునే యుండిరి. దూర దృష్టిలేని రాజకీయ నాయకుల దుర్వ్యవహారము కారణముగ స్వాధీనతా యజ్ఞమున తనను ఆహుతి నొనర్చుటకు వెనుకంజ వేసిన ఆర్య సామాజికుని ఒక్కనినిగూడ నేనెరుగను. స్వరాజ్యమహిమ అంతిమ ఫల సమాప్తి వరకుదయానంద మహర్షి శిష్యులు తమ ధర్మముగా నుంచి సేవ యొక్క అగ్రిమ శ్రేణిలో ముందంజవేయుచునే యుండిరని దృఢముగా చెవీవీప్పవచ్చును.

## నిజామ్‌ను ఖలీఫాగా నెంచుము

భారత దేశ స్వాతంత్ర్య ఘోషణానంతరము ఆర్య సామాజికుల అద్భుత దేశభక్తిని ప్రకటించుసమయము మరియొకటిసంభవించెను. రోపా ఖండమునకు సంబంధించిన దేశములు టర్కీఖలీపాను అంత నర్చు సమయమున భారతదశపు మహమ్మదీయులు హైదరాబాద్ నిజామ్‌ను ప్రపంచమున కంతటికి ఖలీఫాగా అంగీకరించుడని ఆంగ్లేయ ప్రభుత్వము నెదుట ఒక తీర్మానమును ప్రతిపాదించిరి. ఆ సమయమున నిజామ్ కూడ ఆతీర్మానమును ప్రతిఘటింపడయ్యె. అందువలన భారతదేశపు మహమ్మదీయులు, నిజామ్ ఇరువురు నీ విషయమున సంమతి కలిగిన వారైనట్లు స్పష్టమయ్యెను. అవకాశము లభించినచో హైదరాబాద్ శాసకుని పేరు భారతదేశమున ఉన్నత పథమున నలంకరింప జేయ జూచిరి. ఆంగ్లేయులు భారతదేశమును విడిచి పోయిన పిమ్మట వారిలో నిద్రించియున్న భూతము మేల్కొనెను. నిజామ్ అతని సహచరులు భారతమున నేరుగ స్వాతంత్ర్య పతాకమును ఎగురవేసిరి. దరిద్రులైన ప్రజల రక్తమును త్రాగి ప్రోగుచేసిన స్వర్ణభండార సహాయముతో నిజామ్

అకతాయులైన రజాకారుల సేననొక దానిని సమకూర్చెను. ఆ సేన హైదరాబాద్ రాజ్యమునందు నివసించు హిందువులను కొట్టి వారి ధనసంపదలను దోచుకొన నారంభించెను.

భారత ప్రభుత్వము నిజాం రాజ్యముపై పోలీసు చర్య ప్రారంభింపక పూర్వము ఆర్య సామాజికు లా సంస్థానమున ప్రాణము లను అరచేత నుంచుకొని రంగమున ప్రవేశింపకున్న పక్షమున ఆ రాజ్యమునం దలి హిందువుల దుర్దశ వర్ణింప నలవికాక యుండెడిది. ఆ కొలది సంకటమయ దినములలో ఆర్య నవయువకులు రజాకారుల దుండగముల నెదుర్కొని పరిస్థితి నెంతగానో కాపాడి యుండిరి.

హైదరాబాద్‌ను రజాకార్ శాసనము నుండి స్వతంత్రము చేయుటలో ఆర్య నవయువకులు చేసిన ప్రశంసనీయ కార్యములు చరిత్రలో ప్రకటింప బడకున్నను విస్మరణీయము లెన్నడును కాజాలవు.

## నిష్కామ బలిదానము

భారతదేశ స్వాతంత్ర్యము కొఱకు ఆర్య సమాజికులొనర్చిన బలిదానములకు ప్రేరక కారణము స్వార్థ మెన్నడునుకాదు. అది కేవలము ధర్మము. వైదిక ధర్మియైన ఆర్యుడు నిత్యము నిట్లుదేవుని ప్రార్థించును. "అదినాః స్యామ శరదః శతమ్" దాస్యజీవనము-దీనజీవన మతని ధర్మమునకు ప్రతికూలము. ఇట్టి ధర్మముతోనే ప్రేరితులై అవసందలకు పాలైనను భీతచెందక నేటి వరకును కర్తవ్య పాలన మొనర్చుచునే యున్నారు. ఇక ముందును ఇట్లే ప్రవర్తింపగలరని ఆశించుచున్నాము. ఇంతవరకును ఉద్యోగాపేక్షతో గాని, పదవీ కాంక్షలతో గాని, ఆర్య సామాజికులు ప్రేరితులు కాలేదు. ఇక ముందును నిజమైన ఆర్యుడట్లు కాజాలడు. వారు స్వాధీనతను ధర్మముగా నెంచి యందులకు పోరాడిరి. భవిష్యత్తు నందును రాష్ట్రము సంకటము నెదుర్కొనవలసి వచ్చిన అట్టి విశుద్ధ ధార్మిక భావనచే ప్రేరితులై కార్యక్షేత్రమున ప్రవేశింతురని విశ్వసింపనగును. దయానంద మహర్షి అనుయాయులకు ఈ యాశయే శోభ నొసంగును.

## ఆర్య సమాజం

ఆర్య సమాజ సిద్ధాంతాలలో స్వదేశీ ప్రేమ నిండి ఉంది. ఆర్య సిద్ధాంతములు, ఆర్య శిక్షణలు రెంటిలోను ప్రాచీన భారత యశస్సు గానము చేయబడినది. ఆ విధంగా వారి అనుయాయులలో రాష్ట్రీయ గౌరవ భావన జాగృతి చేయబడినది. ఈ శిక్షణ వలన వారి దేశ చరిత్రలో పరాభవ కథలే లేనట్లు తెలిసికొనగలరు. దేశభక్తి, రాజనీతి పర్యాయ వాచకాలు కావు. రాష్ట్రీయత దేశభక్తిలో ప్రవృత్తి కలిగియుండుట రాష్ట్రీయ గర్వభావనా జాగృతి స్వాభావిక పరిణామమే.

**బ్లంట్**
(జనగణన అధ్యక్షుడు), జనగణన నివేదిక 1911.
వాల్యూమ్ 15, పార్ట్ 1 చాప్టర్ 4, పేజి 135

---

सैलेन्ट हार्टएटाक (हृदयआघात) के बाद पुर्नजन्म पाने वाले आर्य प्रतिनिधि सभा, आ.प्र.- तेलंगाना के प्रधान द्वारा सभा के तत्वावधान में अपनी आयु व स्वास्थ्य की कामना से अपने जन्म स्थान में आयोजित

## द्वि-दिवसीय यजुर्वेदीय महायज्ञ में

# आत्मीय निमन्त्रण

**दि. १५, १६, अक्तूबर २०२२ शनिवार व रविवार प्रातः ९-३० से**

स्थान : गुरुमठकल गाँव, बोरबण्डा ताण्डा

आशिर्वाद देने के लिए महात्मा व विद्वान भाग ले रहे है । **स्वामी रामदेव जी** के भाग लेने की सम्भावना है । आप सभी महानुभाव सादर आमंत्रित है ।

---

సైలెంట్ హార్ట్‌ఎటాక్ (గుండెపోటు) తదుపరి పునర్జన్మ పొందిన ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ అధ్యక్షులైన శ్రీ విఠల్ రావు ఆర్య గారి ద్వారా సభ ఆధ్వర్యంలో ఆయుః ఆరోగ్యాన్ని కోరుతూ జన్మస్థానంలో ఏర్పాటు చేయబడిన

**ద్విదివసీయ యజుర్వేదీయ మహాయజ్ఞమునకు**

## ఆత్మీయ ఆహ్వానము

**తేది 15, 16 అక్టోబర్ 2022 శనివారము, ఆదివారము ఉ॥ 9-30 గం॥ల నుండి**

**స్థలము : గురుమిట్కల్, బోరబండ తాండ**

యజ్ఞములో పాల్గొని ఆశీర్వదించుటకు మహాత్ములు, విద్వాంసులు పాల్గొనుచున్నారు. స్వామి రామ్‌దేవ్ గారు వచ్చే అవకాశం కూడ కలదు. అందరు పాల్గొనగలరని మనవి.

**हारना आवश्यक हो जाता है**
*हरिवंशराय बच्चन*

हारना तब आवश्यक हो जाता है
जब लड़ाई अपनों से हो !
और जीतना तब आवश्यक हो जाता है
जब लड़ाई अपने आप से हो ! !
मंजिले मिले, ये तो मुकद्दर की बात है
हम कोशिश ही न करे ये तो
गलत बात है
किसी ने बर्फ से पूछा कि,
आप इतने ठडे क्यू हो ?
बर्फ ने बडा अच्छा जवाब दिया
मेरा अतीत भी पानी मे
मेरा भविष्य भी पानी मे
फिर गरमी किस बात पे रखू?

# స్వరాజ్య సందేశము-ఆర్య సమాజము

రచన : కళాప్రపూర్ణ పం. గోపదేవ్ శాస్త్రి

**ధర్మ ఏవ హతో హన్తి, ధర్మో రక్షతి రక్షితః ।**

**తస్మాద్ధర్మో నహంతవ్యో మా నో ధర్మో హతోఽవధీత్ ॥**

ధర్మహాని జీవనహాని, ధర్మ రక్షణజీవన రక్షణ. కావున ధర్మ హాని తగదు. హత ధర్మము మానవ జీవనమును హతము జేయకుండునుగాక.

ధర్మము చతుర్విధ పురుషార్థములలో మొదటిది. అధర్మ జీవనము పశు జీవన మనబడును. అందువలననే యొక కవి యిటు నుడివి యున్నాడు.

**ఆహార నిద్రా భయ మైథునాని సామాన్య మేతత్ పశుభిర్నిరాణాం ।**

**ధర్మో హి తేషా మధికో విశేషః ధర్మేణ హీనాః పశుభిః సమానాః ॥**

ఆహారము, నిద్ర, భయము, సంతానోత్పత్తి కనువగు క్రియము నను నీ నాలుగింటిలో మానవులకును నితర ప్రాణులకును నెట్టి భేదము లేదు. మానవులలో ధర్మమనున దొక్కటియే విశేషము. అది లేని మానవులు పశుతుల్యులని కవి యభిప్రాయము.

కావున ధర్మ పరిరక్షణ మానవ జీవన లక్ష్యములలో ప్రాథమిక మైనది. మానవులు జీవన నిర్వాహణమునకై అర్థకామములను సైత మర్థింతురు. అందువలన అవియును పురుషార్థములు-పురుషునిచే నర్థింప బడునవిగా లెక్కింపబడినవి. కాని, యవి ధర్మయుక్తము కానినాడు అనర్థములగును. ధర్మ పూర్వకములైన మోక్ష దాయకము లగును. కావుననే భారతీయులకు ధార్మిక జీవనము ప్రాణప్రదము ఋషులు, మునులు ధర్మమును మోక్షదాయకముగా నెంచి ధార్మికులైరి. అందువలననే కణాదుడు

**"యతోఽభ్యుదయ నిఃశ్రేయస సిద్ధిః స ధర్మః"**

అభ్యుదయ నిఃశ్రేయస సిద్ధికి సాధనము ధర్మమని చిత్రించి యున్నాడు.

నేడు విశ్వమానవులలో విజ్ఞాన కాంక్ష మిక్కుటముగా ఉన్నది. రష్యా, అమెరికా, ఇంగ్లాండు, జర్మనీ మొదలగు దేశము విజ్ఞాన క్షేత్రమున నెంతో అభివృద్ధిని సాధించినవి. అర్థ సంపాదనలో కూడ ఒక దేశమును మరియొక దేశము మించు చున్నది. మిక్కుటమగు ధనము ఉపయోగించి విజ్ఞాన రంగమున అనేకములగు చిత్ర విచిత్ర వస్తుజాతము ఆవిష్కరించు చున్నారా ఆ దేశవాసులు. సమీపములో ఉన్న గ్రహాంతరముకు కూడ పయనము చేయ ప్రయత్నించుచున్నారు. కాని ధర్మ దృష్టి మానవులలో క్షీణించినది. అర్థ దృష్టి పెరిగినది. జీవన మర్థమయ మగుచున్నది. అర్థముతో పాటు కోరికలు-కామనలు పెరుగుట సహజము, దాని ఫలితముగ మానవుడు భూతమున తృప్తినొందక గ్రహాంతర గమనమున కుద్యక్తుడగు చున్నాడు. ధర్మ విరహితములగు అర్థకామములు మానవునకు లోకము నందును మోక్షదాయకములు-సుఖ సాధనములు కావు. ఇయ్యది భారతేతర దేశవాసులు గుర్తించినట్లు కానరాదు.

ప్రస్తుత భారతదేశము కూడ ఇతర దేశముల అనుసరించుటలో తన శ్రేయస్సు గలదని యెంచుట దురదృష్టము. ధాన్యముల అభివృద్ధి ఒనర్చుటలో నేమి, భౌతిక విజ్ఞానము ఆకాంక్షించుటలో ఏమి, విద్యా విధానముల ఏర్పరచుటలో ఏమి, వస్తు సంపదను పెంచుటలో ఏమి, భారత నాయకులకు పాశ్చాత్య దేశానుకరణము పరమలక్ష్య మైనది. పరిపాలన పద్ధతియే అమెరికా, బ్రిటనుల అనునరించి రచియింపబడినది. మన నాయకులెల్లరు పాశ్చాత్య విద్యా విభూషితులగుటం జేసి వారంతకు మించి ఆలోచింప జాలకున్నారు. మౌలికత (స్వంత ఆలోచన) వారిలో పూజ్యం. ఆర్షదృష్టి ఇంతకంటెను సున్న. ఆలోచనలలోను, విధాన నిర్మాణములోను, నిశ్చిత సిద్ధాంతముల ఆచరించుటలోను, అన్నింటను పాశ్చాత్యానుకరణమే కాని భారతీయత అనునది దేశనాయకులందు కనిపింపకుండుట శోచనీయము. అందువలననే భారతీయులలో కూడా విద్యావంతులు నేడు ధర్మచింతన, ధర్మ చర్యలు, ధర్మాచరణము అన్నియు శ్రేయోదాయకములని ఎంచకపోగా అనర్థ దాయకములనియు ధర్మాచరణకు ప్రయత్నించుట వెనకకు పోవుటయనియు, ప్రగతి సాధనము కాదనియు నెంచు చున్నారు. బౌద్ధ, జైన, చారువాక (భౌతిక) క్రైస్తవ, మహమ్మదీయాది మతమతాంతరములనెడి వాగురు (వుచ్చు)లలో జిక్కి యధార్మికులై భారతీయులు జీవనలక్ష్యమునకు దూరులగుచున్న విచారింప కున్నారు. రాత్రింబవళ్ళు అర్థం, కామం తక్క వేరొక విషయమే వారికి గోచరింప కున్నది. అర్థకామములువలదని మా అభిప్రాయము గాదు. అర్థ కామములు పురుషార్థములలో ప్రాచీన భారతీయులు గణించియున్నారని ప్రప్రథమముననే నుడివి యున్నాముకదా ! కాని అర్థకామములు ధర్మయుక్తములు కావలెను. అట్లు కానినాడు అవి అనర్థములగు అనియు నటనే వచించి ఉన్నమాట మరువరాదు. ధర్మాపేతములైన (ధర్మములేని) అర్థకామములు పాశ్చాత్య దేశములలో నింతకు పూర్వము కలిగించినట్టియు, నిప్పుడు కలిగించుచున్నట్టియు ముందు కలిగింపనున్నట్టియు అనర్థములు విజ్ఞులకు కండ్లకు కట్టినట్లు కనబడుట లేదా ? అధర్మోపేతులైన వారి చేజిక్కిన

అణుబాంబుహిరోషిమా హత్యాకాండకు కారణము కాలేదా ? లక్షలాది మానవ ప్రాణులనుకూడా నామరహితం చేయ లేదా ? ఫ్రాన్సు దేశవాసుల అణుబాంబుల పరీక్షణలు ఈజిప్టువాసుల మొరలాలకించు చున్నవా ? ధర్మాపేతులైన తెల్లవారి శాసన కార్యముచే చేయు నీగ్రోల దూరణ హోమము నిత్యము పత్రికా ముఖమున చూచుట లేదా ? ధర్మాపేతమగు మత వైషమ్యము నిత్యకలహములకు దారీ తీయుట కనులార గాంచుట లేదా ? వీటి కన్నిటికి మూలము ధర్మముక్తముకాని యర్థకామముల ప్రబల్యము కాదా ! కాకున్న మరోక కారణమేమో విజ్ఞులు వివరింపగలరా ? కాబట్టి అర్థకామములు ధర్మ సంయుతములు కావలయు ననుటయే పై వాక్యముల అభిప్రాయము.

"ధర్మము అభ్యుదయ నిఃశ్రేయస్సులకు సాధనము" అను మహర్షి వాక్యము పూర్వమే ఉల్లేఖించియుంటిమి. అభ్యుదయ మిహ పరాభివృద్ధి, ఐహికాముష్మిక, సుఖ సంపదలకు తోడ్పుడునది ధర్మమగును. ఇట్లు సుఖ సంపదల అభివృద్ధి అందించుచు, దుఃఖలేశములేని సుఖము ఒనగూర్చుటయే దాని పరమావధి.

ఆ ధర్మమునుతెలుపునది వేదము, "వేదోఖిలో ధర్మమూలమ్" సమస్త వేదములు ధర్మమూలము, ధర్మసాధనమని మనువు వాక్యము, వేదములు మానవులకు ధర్మమున ప్రవృత్తి కల్గించుటకై సర్గారంభమున నీశ్వరునిచే ప్రసాదింపబడిన జ్ఞానరాశి. భారతదేశమున వేద ప్రచారము జరిగినంత కాలము దేశమున అనర్థములకు తావు లేకుండెను. అది సన్నగిల్లిన కొలది భారతదేశము దుఃఖముల పాలైనది. క్రమముగ పరాధీనమై ప్రపంచమున తన అస్తిత్వమునే కోల్పోయినట్లయినది. బహుకాల మిట్లు దురవస్థలపాలై చివరకు నవయుగ ప్రవర్తకులైన దయానంద మహర్షి ప్రభృతి మహా పురుషుల ప్రయత్న ఫలముగ నేడు మన మందరము స్వతంత్ర వాయుమండలమున తిరుగాడుచున్నాము. దేశ స్వాతంత్ర్యమునకు పాటుపడిన సంస్థలలో మహర్షి దయానంద స్థాపితమైన (ఆర్య సమాజము) "అగ్రగణ్యమనుట అసత్యము కాదు. దేశీయ నరేశులలో విజ్ఞాను కల్గించి, దేశ ప్రేమను వారి హృదయములలో నాటి, దేశ స్వాతంత్ర్యము కొరకు వారి నేకముకండని, ప్రప్రథమమున బోధించిన మహనీయుడు దయానందుడు. పారతంత్ర్య శృంఖలముల నుండి దేశమును విముక్తి ఒనర్చుటకై దేశ ప్రజలందరు స్వదేశ వస్తువులను వాడుట అవసరమని బోధించినవాడు దయానందుడే. దేశ విముక్తికి పరభాషను వదలి, స్వదేశ విద్యలను నేర్చుట ముఖ్యమని ఎంచి, గురుకులమును స్థాపించి, జాతీయ విద్యకు బీజములువేసినవాడు దయానందుడే. పారస్పరిక వివాదములను పరిష్కరించు కొనుటకు బ్రిటిష్ పద్ధతుల అవలబించు న్యాయస్థానముల కేగవలదని చెప్పి కోర్టులను బహిష్కరించిన మహనీయుడు దయానందుడే. భారతదేశమునకు రాష్ట్రభాష ఇంగ్లీషు కాకూడదనియు, దాని స్థానమును ఆర్య భాష (హిందీ) ఆక్రమించుకొనవలె ననియు ఉద్బోధించిన వాడు దయానందుడే. కులమమత వైషమ్యములు, జాతి భేదములు, అస్పృశ్యత వంటి యమానుషాచారములు భారత గౌరవమును కళంకిత మొనర్చిన వని ఎంచి వానినికూకటి వేరులతో పెరికి వేయ నిరంతరము దీక్ష వహించి కృషి ఒనర్చిన వాడు దయానందుడే. అవైదికములు అనార్షములునగు జడదేవతా పూజలు, అనేక దేవతా వాదములు, వ్యక్తిపూజలు అవతారవాదము. మానవుని ప్రగతికి ఆటంకములై అభ్యున్నతి నరికట్టి జడుల ఒనర్చినవని చెప్పి, వాని నిర్మూలమొనర్ప యత్నించుచు తుదకు అందులకే జీవనము అర్పించినవాడు దయానంద మహర్షియే. ఇవియేకాక ఇట్టి మహోన్నత లక్ష్యము అనేకములు సాధించుటకుగాను కాంగ్రెసు కంటే అనేక వర్షములముందు దయానందు డీదేశమున ఆర్య సమాజమును, ప్రజాస్వామ్య పద్ధతులపై స్థాపించి ఉన్నాడు. "స్వరాజ్యము నా జన్మ హక్కని" చెప్పిన లోకమాన్య బాలగంగాధర తిలకు కంటె పూర్వము స్వరాజ్య పదము ప్రప్రథమమున ఉచ్చరించిన మహనీయుడని చెప్పుకొనబడు దాదాభాయి నౌరోజీకంటె పూర్వమే.

**"కోయీ కిత్‌నా హీ కరే పరంతూ జొ స్వదేశీయ రాజ్య హెూతా హై వహ సర్వోపరి ఉత్తం హెూతా హై ! అథవా, మత మతాంతర్ కే ఆగ్రహరహిత, అపనే సర్ పరాయే కా పక్షపాత శూన్య, పితా మాతాకే సమాన్ ప్రజాపర్ కృపా, న్యాయ్, ఔర్ దయా కే సాథ విదేశియోంకా రాజ్య భీ పూర్ణ సుఖదాయక నహీఁ హై"**

"ఎవడెంత జేసినను స్వదేశీయ రాజ్యమే అన్నింటికి మించి ఉత్తమ మగను. మతమతాంతరముల నిర్బంధములేక, స్వపర పక్షపాత శూన్యమై తల్లిదండ్రుల బోలి ప్రజలను కృపతోను, దయతోను, న్యాయము తోను జూచునదైనను విదేశీయుల రాజ్యము పూర్ణసుఖమును ఒసంగజాలదు" అని ఎలుగెత్తి చాటుటయే కాక సత్యార్థ ప్రకాశమున నాపదముల అంకిత మొసర్చిన దివ్య ద్రష్ట దయానందుడు కాక మరి యెవడు ? ఇట్టి పవిత్ర ధర్మములను ప్రబోధించుటకే ఆ మహర్షి ఆర్య సమాజమును స్థాపించి ఉన్నాడు. ఈ పరమ ధర్మములను ప్రచారమొనర్చి, దేశాభ్యుద యమునకు పాటుపడి, ప్రవాస శిక్షలకు గురియైన పంజాబ్ కేసరి లాలా లజ్‌పత్ రాయ్ నీ దేశమునకు ప్రసాదించినది ఆర్య సమాజమే ! సర్వస్వమును త్యజించి గంగాతీరమున గురుకులమును స్థాపించి, జాతీయ విద్యా ప్రభోధమును ప్రాతిపదికగ నేర్పరచుటయేకాక జాతీయోద్యమమున బ్రిటిష్ వారొనర్చిన అత్యాచారములను సహింపజాలక ఢిల్లీ చాందిని చౌక్‌లో బ్రిటిష్ మిషన్‌గనుల ఎదురుగా రొమ్మువిరచి నిర్భయముగ నిలబడిన ధీర పురుషుడగు

శ్రద్ధానందుని దేశమునకు కానుకగా నిచ్చినది ఆర్య సమాజమే. మహా మేధావియైన గురుదత్త విద్యార్థిని, ధర్మప్రాణులైన పండిత లేఖరాముని, భగత్‌సింగ్ ప్రభృతి సాహసికులగు దేశభక్తులను, విజ్ఞాన వేత్తలను, సత్యనిష్ఠకలవారిని దేశమున కర్పించినది ఆర్య సమాజమే. విజ్ఞానము విరివిగా వ్యాపించిన ఈ రోజులలో కూడ విద్వాంసులకు తత్త్వవేత్తలకు, విభ్రమము కలిగించు వేద విజ్ఞానమును పునరుద్ధరించి లోకమున అందజేయు నిరంతర కృషి ఒనర్చినది ఆర్య సమాజమే. బాల్య వివాహములను నిషేధించి, ప్రౌఢ వివాహము ఆచరణీయములని బోధించు శారదా బిల్లును ప్రప్రథమమున ప్రవేశ పెట్టినది ఆర్య సమాజమే. ఇదియదియననేల దేశాభ్యుదయమునకై సర్వతోముఖమగు ఆందోళనల ప్రారంభించినది ఆర్య సమాజమనిన అతిశయోక్తి యావంతయు లేదు. నేడు రాష్ట్రపితయని దేశభక్తులు గుర్తించు గాంధీ మహాత్ముడు ఆర్య సమాజము ప్రారంభించిన ఉద్యములనే బలపరచినాడనిన విజ్ఞులాశ్చర్య పడరు. ఇట్టిది ఈ ఆర్య సమాజము, స్వరాజ్యము ప్రాప్తించి నందున ఇక ఈ ఆర్య సమాజ ప్రయోజన మేమి ? అనిసందేహింప పని లేదు. స్వరాజ్యము ప్రాప్తించిన విషయము వాస్తవమే. కాని ప్రజలలో స్వదేశప్రేమ అంకురించినట్లు కానరాదు. స్వార్థమును వీడి దేశాభ్యుదయమే తమ అభ్యుదయమని ప్రజ ఇంకను గుర్తింపకున్నారు. దేశమునగల విద్యావంతులు, ధనవంతులు, తమతమ విద్యా, ధనములు మూర్ఖులను, నిర్ధనులను మోసగింప వినియోగించుచున్నారే కాని వారి అభివృద్ధికి గాను వినియోగింపకున్నారు. కుల, మత కక్షలు పూర్వకము కంటె పెరుగుచున్నవి కాని, నశింపవయ్యె. పరదేశములు నేడు పూర్వము కంటె ఎక్కువ తమ ధనమును బుద్ధిని వినియోగించి దేశీయులను పెదదారులను పట్టించుచున్నారు. విమతస్థుల నొనర్చు చున్నారు. విజాతీయతను వారి హృదయమున అంకురింపజేయు చున్నారు. విద్యాదాన నెపముతో, చికిత్సావ్యాజముతో, ఆహార పదార్థముల నందజేయుచున్నామను సాకుతో బీద జనులలో, మూర్ఖులలో క్రైస్తవులు అరాష్ట్రీయ భావనలను రేకెత్తింప జేయుచున్నారు. ప్రజలలో, ప్రభుత్వములో నన్నిచోట్లను దేశ సంపదలు దుర్వినియోగం చేయబడుచున్నవి. విజ్ఞాన నెపముతో నాస్తికత్వము దిన దిన ప్రవర్ధమాన మగుచున్నది. నవ నాగరికత పేరుతో విజాతీయత భారతీయులలో విలువకు వచ్చుచున్నది. సాత్విక జీవనము నానాటికి సన్నగిల్లి కృత్రిమ జీవనము, కుటిల ప్రవర్తనలు, కులాచారము అగుచున్నవి. ఇట్టియెడ ఆర్య సమాజము చేయవలసిన ఎంతయో ఉన్నది. ఈ సమాజము ఇతర ప్రాంతములందు జేసిన పని అధికము. మన ఆంధ్రప్రదేశమున నీయది ప్రజలదృష్టి ఆకర్షింపకుండుటకు కారణ మూహింపజాలకున్నాము. ఆంధ్రులారంభశూరులని ప్రసిద్ధి. ఈ విషయమున నా సూక్తియు చరితార్థము కాదయ్యెను. మన గ్రామములలోను ఆహారమునకు కొరత లేదు. వస్త్రముల కభావము లేదు. చదువలకు న్యూనత లేదు. నాగరికతకు క్షతి లేదు. అన్ని ఉన్నవి కాని జీవనములో సౌందర్యము లేదు. జనులలో పరస్పర విశ్వాసం లేదు. జీవనము ధర్మబద్ధము కాదు. నిత్యజీవనములో శీలమునకు గాని, సత్ప్రవర్తనకు గాని తావు కాన్పింపదు. అందువలననే జీవన సౌఖ్యము అనుభవింపలేకున్నారు. కాబట్టి జీవన సౌఖ్యము నొనగూర్చన ఆర్య సమాజ ఎంతవరకు తోడ్పడునో బుద్ధిమంతులు ఆలోచింపుడు. సమాజ సిద్ధాంతములను సహాన భావములతో పరిశీలింపుడు. సత్యము అన్వేషింప బూనుడు. అవిద్యను తొలిగించి విద్యావ్యాప్తికి బూనుకొనుడు. దేశమును విజ్ఞానముతోబాటు, ధర్మాచరణలో శోభిల్ల జేయుదురు గాక.

# THE ARYA SAMAJ

The Arya Samajic doctrine has a patriotic side. The Arya doctrine and Arya Education alike sing the glories of ancient India and by so doing arouse a feeling of national pride in its disciples who are made to feel that their country's history is not a tale of humiliation. Patriotism and politics are not synonymous, but the arousing of an interest in national affairs is the natural result of arousing national pride"

**BLENT**

**(Census Commission)**

Census Report of 1911,
Vol. XV, Part I, Chap. IV,
Page 135

...पृ. २ का शेष

ने सत्याग्रहियों को मनसा-वाचा-कर्मणा अहिंसा तथा सत्य को अपनाने का जो आदेश दिया था, उसका सत्याग्रहियों ने बहुत अच्छे ढंग से पालन किया।

यहाँ तक विशेष बात उल्लेखनीय है कि श्रीमती सुचेता जी ने महात्मा गाँधी से कहा कि आर्य समाज का जो सत्याग्रह चल रहा है, वह पूर्ण शान्तिमय नहीं है, उसमें हिंसा की मात्रा भी है। महात्मा गाँधी जी से जब श्री घनश्यामसिंह जी गुप्त मिलने गए तो उनसे गाँधी जी ने उक्त बात की चर्चा की। गुप्त जी ने महात्मा जी से कुछ इस प्रकार कहा, "महात्मा जी, मैं कांग्रेस का कार्यकर्ता हूँ और आर्य समाज का भी। काँग्रेसी होते हुए और काँग्रेस-सम्बन्धी सत्याग्रह करते हुए मैंने यह स्पष्ट अनुभव किया है कि आर्य समाज का यह सत्याग्रह काँग्रेस के उन सत्याग्रहों से कई गुणा शान्तिमय है। मैंने कुछ ऐसे उदाहरण भी प्रस्तुत किए किससे मेरा कथन महात्मा जी को ठीक लगने लगा। मेरे कथन से महात्मा जी को पूर्ण सन्तोष हो गया और उन्होंने हमारे सत्याग्रह को अपना आशीर्वाद दिया।

## शासन को झुकना पड़ा

हैदराबाद सत्याग्रह में आए जनता का लगभग दस लाख रुपया व्यय हुआ। इस पूरी राशि को श्री घनश्याम सिंह जी गुप्त हैदराबाद शासन से वसूल करना चाहते थे। वे सर अकबर हैदरी, जो तत्कालीन निज़ाम शासन के मुख्यमन्त्री थे, उनसे स्वयं इस विषय में बात नहीं करना चाहते थे। शासन ने कुछ भी रक़म देना अस्वीकार कर दिया था।

श्री गुप्त जी दिनांक २४, २५ और २६-६-१९३९ को महात्मा गाँधी से मिले और उन्हें सारी बातें बतलाई, जिससे गाँधी जी पूर्णतः सन्तुष्ट हुए। महात्मा जी ने एक पत्र सर अकबर हैदरी को दिया अथवा टेलीफ़ोन पर कहा कि दस-पन्द्रह लाख रुपए देने में हैदराबाद के हिज़ एक्सीलेंसी हाईनेस (निज़ाम) कुछ गरीब नहीं हो जाएंगे, जब कि आर्य समाज के पास इतनी बड़ी रक़म ख़र्च करने की शक्ति नहीं है। महात्मा जी ने पर्याप्त कड़े शब्दों में यह बात कही थी। परिणामतः, हैदराबाद शासन को झुकना पड़ा और उसने लगभग पन्द्रह लाख रुपया आर्य समाज को दिया। इस राशि से न केवल सत्याग्रहियों के आने-जाने का ख़र्च ही पूरा हुआ, अपितु उनके व्यवसाय मेंजो हानि हुई उसका भी उन्हें आंशिक हर्जाना मिला।

## सर अकबर हैदरी से बातचीत

भारत के प्रसिद्ध राजनैतिक नेता श्री देशबन्धु गुप्त हैदराबाद राज्य-सरकार से बातचीत करने के लिए हैदराबाद आए क्योंकि 'सार्वदेशिक आर्य प्रतिनिधि सभा' का आग्रह था कि हैदराबाद के आर्य समाजियों की माँगों को सुधारों द्वारा पूर्ण करने के जो प्रयत्न किए जा रहे हैं, इस क्रम में कुछ बातों का विस्तारपूर्वक स्पष्टीकरण होना चाहिए। श्री देशबन्धु जी ने प्रधानमन्त्री सर अकबर हैदरी से विस्तारपूर्वक बातचीत की। इस अवसर पर राजनैतिक विभाग के मन्त्री नवाब मेंहदीयारजंग, पुलिस-विभाग के मन्त्री श्री टासकर, ग्रहमन्त्रालय के सचिव जवाब अलीयावरजंग तथा डायरेक्टर-जनरल पुलिस श्री क्राफ्टन भी उपस्थित थे। इस समझौते की बातचीत के फलस्वरूप सारी बातों पर प्रकाश डाला गया तथा निज़ाम सरकार इस बात पर तैयार हो गई कि वह सभी सत्याग्रहियों तथा दूसरे आर्य बन्दियों को मुक्त कर देगी, उनके जुर्माने मुआफ़ कर दिए जाएंगे, जब्त की हुई सम्पत्ति लौटा दी जाएगी, जिन्हें नौकरियों से बिलग कर दिया गया है, पुनः उन्हें सेवाकार्य में ले लिया जाएगा।

## हुमनाबाद में चार हत्याएँ

हुमनाबद में जुलूस के अवसर पर ३ मार्च को आक्रमण किया गया। 'इत्तेहादुल मुसलमीन' के कुछ शरारती सदस्यों ने आर्य समाजियों पर आक्रमण कर दिया जिसके कारण एक नवयुवक आर्य समाजी श्री शिवचन्द्र जी तथा उनके चार साथी श्री लक्ष्मण जी, श्री नरसिंहराव जी और श्री राव शहीद हो गए। श्री शिवचन्द्र जी लिंगायत-मत से सम्बन्ध रखते थे। उन्होंने मेरे एक भाषण से प्रभावित होकर वैदिक धर्म को स्वीकार कर लिया था। उन्होंने मेरे एक भाषण से प्रभावित होकर वैदिक धर्म को स्वीकार कर लिया था। इसके बाद उन्होंने नौकरी छोड़ दी और एक सच्चे धर्म-प्रचारक के रूप में रात-दिन वैदिक धर्म के प्रचार में रत रहे। शिवचन्द्र जी ने वैदिक धर्म के शत्रुओं का जिस निडरता, साहस तथा उत्साह के साथ सामना करते हुए आर्य समाज की सेवा की है, उसे भुलाया नहीं जा सकता। उनके बलिदान से मुझे जो दुःख हुआ, उसका शब्दों में वर्णन करना कठिन है।

चिंचोली और गुंजोटी में वार्षिकोत्सवों की अनुमति नहीं दी गई थी। विजयदशमी के जुलूस पर प्रतिन्ध लगा दिया गया था। १० दिसम्बर १९४२ को गुलबर्गा में गोदामों तथा बाज़ार को लूटकर मुस्लिम गुण्डों ने आग लगा दी जिसके कारण हिन्दू व्यापारियों को बहुत हानि उठानी पड़ी। नागर कर्नूल में श्री बाबास्वामी और श्री साम्बामूर्ति पर आक्रमण किए गए। इस घटना की जाँच के लिए मैं नागर कर्नूल पहुँचा और एक व्यापारी के घर पर ठहरा। आवश्यक पूछताछ के लिए मैंने वहाँ दो दिन बिताए। पहले दिन रात के समय उस घर को अरबों तथा अन्य गुण्डों ने घेर लिया। इस घटना के अवसर पर 'आर्य समाज महबूबनगर' के अध्यक्ष श्री के. सिद्धिलिंगप्पा तथा श्री कनके मालप्पा जी मेरे साथ थे। आक्रमणकारी कई घंटों तक मुझे मार देने की योजना बनाते रहे, पर उन्हें सफलता न मिल सकी। मैं दूसरे दिन हैदराबाद लौट आया।

हिंगोली में गंगावीर जी पर गुण्डों ने आक्रमण किया, किन्तु आक्रमणकारियों के विरुद्ध कार्यवाही करने के स्थान उलटा छः आर्य समाजियों का चालान कर दिया गया जोगीपेठ, मनीरखेड़ा तथा अन्यस्थानों पर विभिन्न बहानों के माध्यम से आर्य समाजियों को सताने और डराने के प्रयत्न किए जाते रहे। मुस्लिम गुण्डों के इन आक्रमणों तथा पुलिस के अत्याचारों की निज़ाम सरकार को पूरी जानकारी थी, किन्तु उसे कभी कोई कार्यवाही करने का साहस नहीं होता था। विपरीत इसके, 'समाज' के मार्ग में नाना प्रकार की कठिनाइयाँ उपस्थित करके इसे मिटा देने की चिन्ता में वह लगी रहती थी॥

ಓಂ

ಸೈಲೆಂಟ ಹರ್ಟ ಅಟ್ಯಾಕ್ (ಹೃದಯಾಘಾತ ) ಆದ ನಂತರ ಪೂನರ ಜನ್ಮ ಪಡೆದವರು
ಆರ್ಯ ಪ್ರತಿನಿಧಿ ಸಭಾ, ಆಂಧ್ರ ಪ್ರದೇಶ – ತೆಲಂಗಾಣದ ಪ್ರಧಾನರ ನೇತೃತ್ವದಲ್ಲಿ
ಸಭೆಯ ತತ್ವಾವಧಾನದಲ್ಲಿ ತಮ್ಮ ವಯಸ್ಸು ಹಾಗೂ ಆರೋಗ್ಯ ಕ್ಷೇಮಾಭಿವೃದ್ಧಿಗಾಗಿ ತಮ್ಮ ಜನ್ಮಸ್ಥಾನದಲ್ಲಿ
ಆಯೋಜಿಸಲಾಗಿರುವ

# ದ್ವೀ ದಿವಸೀಯ ಯಜುರ್ವೇದಿಯ ಮಹಾಯಜ್ಞಕ್ಕೆ ಆಗಮಿಸಲು

ಆತ್ಮೀಯ ನಿಮಂತ್ರಣ

ದಿನಾಂಕ: 15, 16 ಅಕ್ಟೋಬರ್ 2022 ಶನಿವಾರ ಮತ್ತು ರವಿವಾರ
ಸ್ಥಾನ: ಗುರುಮಠಕಲ ಗ್ರಾಮ, ಬೋರಾಬಂಡಾ ತಾಂಡಾ.

ಗುರುಮಠಕಲ ಗ್ರಾಮ (ಕರ್ನಾಟಕ) ನಾರಾಯಣಪೇಠ ದಿಂದ 20 ಕಿ.ಮೀ. ದೂರದಲ್ಲಿದೆ. ಬೋರಾಬಂಡಾ ತಾಂಡಾ ಗುರುಮಠಕಲ್ ಗ್ರಾಮದಿಂದ, ಗುರುಮಠಕಲ್–ಯಾದಗೀರ ಮಾರ್ಗದಲ್ಲಿ ಗುರುಮಠಕಲದಿಂದ 4 ಕಿ.ಮೀ. ದೂರದಲ್ಲಿದೆ. ಗುರುಮಠಕಲ್ ಗ್ರಾಮಕ್ಕೆ ಪರಿಗಿ – ಕೊಡಂಗಲ ಮಂಡಲದ ಮಾರ್ಗವಾಗಿ ಆಗಮಿಸಬಹುದು ಅಥವಾ ನಾರಾಯಣಪೇಠ ದಿಂದ ಎಕ್ಸಪ್ರೆಸ ಮಾರ್ಗವಾಗಿ ಬರಬಹುದಾಗಿದೆ.

ಯಜುರ್ವೇದಿಕ ಮಹಾಯಜ್ಞ ದಲ್ಲಿ ಭಾಗವಹಿಸಿ ಆಶಿರ್ವಾದ ಕೊಡುವ ಸಲುವಾಗಿ ರಾಷ್ಟ್ರೀಯ ನಾಯಕರು, ಮಹಾತ್ಮರು ಹಾಗೂ ವಿದ್ವಾಂಸರು ಭಾಗವಹಿಸುತ್ತಲಿದ್ದಾರೆ.

ಯಜ್ಞ ಬ್ರಹ್ಮಾ : ಆಚಾರ್ಯ ಸೋಮದೇವ ಶಾಸ್ತ್ರಿಜೀ ಮುಂಬಾಯಿ.
ವೇದ ಪಾಠ : ಗುರುಕುಲ ಓಡಿಚೆಡ ಹಾಗೂ ಗುರುಕುಲ ಮಲಕಪೇಟದ ವಿದ್ಯಾರ್ಥಿಗಳು
ಮುಖ್ಯ ಅತಿಥಿಗಳು : ಸ್ವಾಮಿ ಪ್ರಣವಾನಂದ ಸರಸ್ವತಿಜೀ, ದೆಹಲಿ.
ವಿಶಿಷ್ಟ ಅತಿಥಿಗಳು : ಸ್ವಾಮಿ ಆರ್ಯವೇಶಜೀ, ದೆಹಲಿ.
ಅತಿಥಿಗಳು : ಸ್ವಾಮಿ ಬ್ರಹ್ಮಾನಂದ ಸರಸ್ವತಿ ಜೀ, ಪಾತಾ ರಾಜಪೇಟ, ಕಾಮರೇಡ್ಡಿ
ಆಚಾರ್ಯ ಉದಯನ ಜೀ, ಗುರುಕುಲ ಓಡಿಚೆಡ, ಸಿದ್ದಿಪೇಟ
ಆಚಾರ್ಯ ಧನಂಜಯ ಜೀ, ಗುರುಕುಲ ಪೌಂಧಾ, ದೇಹರಾದೂನ.
ಸ್ವಾಮಿ ಆದಿತ್ಯಾವೇಶಜೀ, ದೆಹಲಿ
ಸುಶ್ರೀ ಸಹೋದರಿ ಪ್ರವೇಶ ಜೀ, ದೆಹಲಿ
ಸುಶ್ರೀ ಸಹೋದರಿ ಪೂನಮ ಜೀ, ದೆಹಲಿ

ಶ್ರೀ ವಿಠ್ಠಲರಾವ ಆರ್ಯಜೀ ರವರ ಕರೆಯ ಮೇರೆಗೆ ಅನೇಕ ವಿದ್ವಾನರು, ಆಚಾರ್ಯರು, ಪ್ರಮುಖ ಮಹಾನುಭಾವರು ಹಾಗೂ ಆರ್ಯಬಂಧುಗಳು ದ್ವೀ–ದಿವಸೀಯ ಮಹಾಯಜ್ಞ ಕಾರ್ಯಕ್ರಮದಲ್ಲಿ ಪಾಲ್ಗೋಳ್ಳಲು ಆಗಮಿಸುತ್ತಿದ್ದಾರೆ. ಆದ್ದರಿಂದ ತಮ್ಮೆಲ್ಲರಿಗೆ ವಿನಂತಿಸಿಕೊಳ್ಳುವುದೇನೆಂದರೆ ಈ ನಮ್ಮ ನಿಮಂತ್ರಣವನ್ನು ಸ್ವೀಕರಿಸಿ ಮಹಾಯಜ್ಞ ಕಾರ್ಯಕ್ರಮದಲ್ಲಿ ಹೆಚ್ಚಿನ ಸಂಖ್ಯೆಯಲ್ಲಿ ಭಾಗವಹಿಸಿ ಕಾರ್ಯಕ್ರಮವನ್ನು ಯಶಸ್ವಿಗೊಳಿಸಬೇಕೆಂದು ವಿನಂತಿ.

ಇಂತಿ ತಮ್ಮ : ಶ್ರೀ ವಿಠ್ಠಲರಾವ ಆರ್ಯ
ಪ್ರಧಾನರು, ಆರ್ಯ ಪ್ರತಿನಿಧಿ ಸಭಾ, ಆಂಧ್ರ ಪ್ರದೇಶ, ತೆಲಂಗಾಣ ಹಾಗೂ ಮಹಾಮಂತ್ರಿ
ಸಾರ್ವದೇಶಿಕ ಆರ್ಯ ಪ್ರತಿನಿಧಿ ಸಭಾ,
ನವ ದೆಹಲಿ.

# श्राद्ध और तर्पण का वैदिक व्यावाहारिक स्वरूप

- संकलनकर्ता-पुरोहित आचार्य विष्णुपद शास्त्री
(एम.ए.बी.एड)

महर्षि स्वामी दयानन्द सरस्वती जी महाराज ने सत्यार्थ प्रकाश के चतुर्थ समुल्लास में श्राद्ध और तपर्ण का वैदिक स्वरूप बताते हुए जो लिखा है उसका सरल भाव यह है कि पितृयज्ञ के दो भेद है। एक श्रद्धा दूसरा तपर्ण।

जिस क्रिया से आचरण व्यवहार या भावना से सत्य को ग्रहण किया जाएं उसे श्रद्धा कहते हैं। वैदिक कर्तव्य कर्मों के करने में जो निष्टा है, आस्था विश्वास है वह श्रद्धा हैं। इस श्रद्धा के भाव से युक्त होकर जो पितर-जन अर्थात् जिन्होंने जन्म दिया, पाला पोसा, पढ़ा लिखाकर बड़ा किया उन में माता पिता बड़े भाई, बहन, दादा, दादी और ज्ञान देने वाले विद्वान अध्यापक गुरुजन आदि जो वर्तमान में जीवित हैं, उन सबकी सेवा-सुश्रुषा, भोजन, वस्त्र, धन और समय से स्नेह पूर्वक करनेका नाम श्राद्ध है।

श्राद्ध जीवितों का ही होता है। मरे स्वजनों का नहीं। क्योंकि मरने पर आत्मा हमारे कर्मानुसार, चौरासी लाख योनियों में से किसी शरीर में चला जाता है, और पुराने शरीर को स्वजन श्मशान में जला देते है और शरीर जिन पंचतत्वों से ईश्वर ने बनाया था, वह उन्हीं पंचतत्वों में जलकर ईश्वरीय व्यवस्था के अनुसार अपने पांच भौतिक कारणों में विलीन हो जाता है। अंव उसके कोई भी कभी भी कही भी किसी भी प्रकार से नहीं मिल सकता इसलिए जो मर चुके हैं उनके नाम से किसी भी व्यक्ति पण्डित पुजारी को धन, अन्न वस्त्र, जूते, चम्पले और दूध आदि देते हैं वे उनके पास कुछ भी नहीं पहुँचता है। उनके नाम से सब दूसरे अज्ञानी अवैदिक कर्मकांड करने वाले पण्डे पुजारी लोग खा जाते है, यह एक शास्त्र तर्क युक्ति कसौटी और कॉमन सेन्स, समझदारी के विपरित काम है इसलिए नहीं करना चाहिए और श्रद्धा पूर्वक अपने निर्माण में योगदान देने वाले जो भी उपकारक माता-पिता, दादा-दादी, गुरुजन और विद्वान हैं उनकी सेवा करनी चाहिए। हमेशा न की मात्र वर्ष में एक बार १५ दिन तक।

"मातृदेवो भव। पितृदेव भव"

अर्थात् हमारे माता-पिता देव हैं। उन्होंने हमे जन्म दिया है। हमारा लालन पालन किया है। हमें पढाया लिखा है। हम नग्न थे उन्होंने हमारा तन ढाका है। हमारे निर्माण में हजारों कष्ट दुःख सहे हैं और अपने सुखों का त्याग हमारे लिए किया है। इस लिए हमें उनके जीवित रहते उनकी खूब सेवा सुश्रुषा करनी चाहिए कभी भी उनकी आँखों में आंसू नही आने देना चाहिए। यही सच्चा श्राद्ध है। अपने प्रयासों से उन्हें भोजन आदि से सदैव तृप्त करना प्रसन्न रखना है उसे ही तर्पण कहते हैं। क्योंकि एक पिता ही पूरी दुनियाँ में ऐसा इंसान है जो सारी दुनियाँ से तो जीतना चाहता है पर अपने बच्चों से हारना चाहता है। माँ से बढकर धरती पर बच्चों के निर्माण में उनके लालन पालन में कष्ट उठाने वाला व्यक्ति नहीं है। इसलिए इनके जीवित रहते श्रद्धा पूर्वक की जाने वाली पूर्ण सेवा का नाम श्राद्ध है और जो श्रद्धा से वे तृप्त होते है आँखों में खुशी के आंसु लिए जब वे आशीर्वाद देते है। माथा चूमते हैं उस तृप्ती का नाम ही वास्तविक तर्पण है।

**Shravani photos of Nalagonda Arya Samaj**



Date of Publication 2nd and 17th of every Month, Date of Posting 3rd and 18th of every Month
आर्य जीवन 18-09-2022 Registered-Reg. No. HD/783/2021-23 RNI No. 52990/93

# ఆర్య జీవన్

హిందీ-తెలుగు ద్విభాషా పక్ష పత్రిక
Editor : Sri Vithal Rao Arya, M.Sc., L.L.B., Sahityaratna.
Arya Pratinidhi Sabha A.P.-Telangana, Sultan Bazar, Hyderabad-500095.
Phone : 040-24753827, 24756983, Narendra Bhavan : 040 24760030
Annual Subscription Rs. 250/- సంపాదకులు : విఠల్ రావు ఆర్య, ప్రధాన సభ

To, श्री प्रधान, मन्त्री ज्री
दिल्ली आर्य प्रतिनिधि सभा
१५, हनुमान रोड,
नई दिल्ली-१
delhi_sabha/yahoo.com



# విజయదశమి ఊరేగింపు

1938-39లో నైజాం ప్రభుత్వపు అత్యాచారాలకు వ్యతిరేకంగా మరియు తన అధికారాలను సాధించుటకై విజయవంతంగా నిర్వహించబడిన

## ఆర్య సత్యాగ్రహము

తదుపరి ప్రారంభింపబడిన దసరా జులూస్ వైభవోపేతంగా ఈ సంవత్సరము కూడ

## స్వామి బ్రహ్మానంద సరస్వతి

ఆచార్యులు ఆర్ష గురుకుల్, పాత రాజంపేట్, కామారెడ్డి గారి నేతృత్వంలో తేది 5-10-2022 బుధవారము నాడు సా॥ 4.00 గం॥ల నుండి ఆర్య సమాజము కిషన్‌గంజ్ నుండి ప్రారంభమగును. ఈ ఊరేగింపు కిషన్‌గంజ్ నుండి ఆర్య సమాజము సుల్తాన్ బజార్ వరకు నిర్వహింపబడును. ఈ ఊరేగింపులో నగర ద్వయానికి సంబంధించిన మహానుభావులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఊరేగింపును విజయవంతం చేయగలరని కోరుచున్నాము. ఆర్య సమాజ సంస్థలు అధిక సంఖ్య వాహనాలలో జనాన్ని, ఆర్య బంధువుల్ని కిషన్‌గంజ్‌కు తీసుకు రాగలరని ప్రత్యేకంగా కోరుచున్నాము.

భవదీయులు

**విఠల్ రావు ఆర్య** — ప్రధాన్ సభ
**వెంకటరఘురాములు** — మంత్రి సభ
**ఠాకుర్ లక్ష్మణ్ సింగ్** — ఉపప్రధాన్ సభ,
**గోవింద ప్రసాద్ ఉపాధ్యాయ** — అధ్యక్షులు, ఆర్య సమాజ్, కిషన్‌గంజ్
**బ్రిజ్‌గోపాల్ తివారి** - మంత్రి ఆర్య సమాజ్, కిషన్‌గంజ్

సంయోజకులు

ముఖ్య సంయోజకులు : **శ్రీ వైద్యనాథ్**, ఆర్య సమాజము, యాకుత్‌పుర
సహ సంయోజకులు : **శ్రీ అశోక్ కుమార్ శ్రీవాస్తవ్, పం. వేదసింధు, శ్రీ విజయేంద్ర గారు, శ్రీ అర్జున్ కుమార్ శ్రీ జయస్వాల్ గారు, శ్రీ పి. సుధాకర్ గారు, శ్రీ పి. సత్యనారాయణ గారు, శ్రీ ఠాకుర్ దినేశ్ సింగ్ గారు**

**ఆర్య బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొనరని మనవి**

# विजयदशमी जुलूस

निज़ाम राज्य के द्वारा किए जारहे अत्याचारों के खिलाफ़ अपने नागरिक एवं धार्मिक अधिकारों के लिए आर्य समाज द्वारा १९३८-३९ में चलाए गए

## आर्य सत्याग्रह

में विजय पाने तक आर्य समाज संघर्ष करते रहा। सत्याग्रह में विजय पाने के बाद विजय के प्रतीक के रूप में विजयदशमी जुलूस हैदराबाद में प्रारम्भ किया गया। इसी परम्परा में इस वर्ष भी आर्य समाज किशनगंज से ५ अक्टूबर २०२२, बुधवार के दिन सायं ४-०० बजे से

आर्ष गुरुकुल पात राजमपेट, कामारेड्डी के

## आचार्य श्री स्वामी ब्रह्मानन्द सरस्वती जी

के नेतृत्व में निकाला जाएगा। यह जुलूस आर्य समाज किशनगंज से आर्य समाज सुल्तान बाज़ार तक जाएगा और वहाँ पर भारी आम सभा में परिवर्तित होगा। सभी आर्य समाजों व आर्य बन्धुओं से निवेदन है कि अधिक से अधिक संख्या में पधारे तथा अधिक संख्या में वाहनों के द्वारा लोगों को जुलूस में भाग लेने के लिए लेते आएं। सभी महानुभावों से निवेदन है कि अधिक से अधिक संख्या में भाग लेकर जुलूस को सफल बनाएं।

निवेदक

**विठ्ठल राव आर्य** — प्रधान सभा
**वेंकटरघुरामुलु** — मंत्री सभा
**ठा. लक्ष्मण सिंह** — उप प्रधान सभा
**गोविंद प्रसाद उपाध्याय** — प्रधान आ.स. किशनगंज
**बृजगोपाल तिवारी**, मंत्री आ.स. किशनगंज

प्रधान संयोजक-**श्री वैद्यनाथ**, याकुतपुरा
सहसंयोजक गण-**अशोक कुमार श्रीवास्तव, पं. वेदसिन्धु, श्री विजयेन्द्र, श्री अर्जुन कुमार जायस्वाल, श्री पी. सुधाकर, श्री पी. सत्यनारायण, श्री ठा. दिनेश सिंह**

**सभी महानुभाव अधिक संख्या में भाग लेकर कार्यक्रम को सफल बनाएं**

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR.
Editor : Sri Vithal Rao Arya E-mail : acharyavithal@gmail.com, Mobile : 09849560691.

సంపాదకులు : శ్రీ విఠల్ రావు ఆర్య, ప్రధాన సభ, ఆర్య ప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్ బజార్, హైదరాబాద్-95. Ph : 040-24753827, E-mail : acharyavithal@gmail.com
संपादक : श्री विट्ठल राव आर्य, प्रधान सभा ने सभा की ओर से आकृति प्रिन्टर्स, चिक्कड़पल्ली में मुद्रित करवा कर प्रकाशित किया।
प्रकाशक : आर्य प्रतिनिधि सभा, आं.प्र.- तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद-500 095. Narendra Bhavan Ph : 040 24760030